వారఫలాలు

దైవజ్ఞ శ్రీ రావిమాతల ఆజ్ఞానుసారము

ఏప్రిలు 30 మరి మే 6 తేదీ వరకు

[లగ్నవశమునను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నములను ననుసరించి గ్రహించవలెను, దశాంతర్దశలనుసరించి ఫలితములు మారుననును గాన పరమప్రమాణములుగ నెంచవలెను.]

గ్రహస్థితి

రవి,బుధ,శుక్రులు (మేషం) కుజశనులు మిథునం), గురువు (కటకం), చంద్రుడు కటక,సింహ,కన్య, తులల్లో).

ఫలితములు

(గ్రహబలవిశేషములను ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములు కావు)

పట్టు, వస్త్రము, (జారిల్లా) నూలు

పట్టు ప్రోత్సాహకరం. నూలూ, వస్త్రములూ కొంతమందికి లాభించవచ్చు. (జారిల్లా) స్పెక్యులేషన్ 1.2 తేదీలవుండి కొంతి మార్పు పొందవచ్చు.

వెండి - బంగారాలు

చలామణిలో ఎక్కువ మార్పులు ఉండవు. జాగ్రత్త అవసరం.

వాటాలు

చలామణి కొంత ప్రోత్సాహకరము.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు కొంత మందగించును. నూనె పప్పుల (వేరుశనగ నువ్వు) స్పల్ప మందము కలిగియుండును. మసాలా దినుసులు తీవ్రముగ నుండును.

శుభముహూర్తములు

5 వ తేదీ ఉదయం 7-15 గంటలకు మేషలగ్నము నివ హోరలను రహితం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో గ్రహబలం అంతా లగ్న తృతీయ చతుర్థాల్లోనే యుండడంచేత చాలా రోజులుగా ప్రయత్నించి కాక నిలిచిన కార్యక్రమం ముగించుకోడానికి వీలుంటుంది. ప్రయాణం వారాంతంలో లాభకరం. ముఖ్య పరిష్కారాలూ, కోర్టు వ్యవహారాలూ, వాతలూ 4 నుండి మంచిఫలితం ఇవ్వగలవు. వృత్తి వ్యాపారాల్లో స్థిమితం కలుగుతుంది. ఆయినవారితో మనస్తాపాలు ఏర్పడుతవి. 5-6 శుభవార్త.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీకు ఇరువైపులా గ్రహబలం వృత్తి వ్యాపారాలలో కొంత క్లిష్ట పరిస్థితి నిచ్చు ఏర్పరుస్తుంది. ప్రయాణం కొన, ముఖ్యపరిష్కారాలు కొనిప్రస్తుతం ఆపుకోవడం మంచిది. స్వయంలోళ్ళకుదుడుఅవసరానికి తగినట్లు ఆర్థికంగా సహాయపడుతాడు అన్ని రంగాల్లోకూడా సహనం అవసరం. ఎక్కువ ఆలోచనలకు ఎక్కువ్వకుండా సత్కాలక్షేపం చేయడం మంచిది. 3-8 శ్రమ 4 తిగాదా. 6 శుభవార్త.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో శని కుజులు లగ్నంలో ఉండడంవల్ల మనస్సు కొంత గజిబిజిగా ఉంటుంది. ప్రయత్నాల్లో అంతా సందేహాలు కలుగుతవి. వృత్తివ్యాపారాల్లో మనస్సు నిలువదు. కాని లాభంలో గ్రహబలాన్ని గమనిస్తే మీ భయానికి భ్రాంతే కారణం. ప్రయాణం నిలుస్తుంది. పరిష్కారాలూ, నూతనయత్నం 2,3 తేదీల్లో లాభకరం 4,5 శ్రమ, కృత్తిలో పొరపాట్లు.

కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో వ్యయంలో క్రూరబలం ఉన్నా మీస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. హితశత్రువులను గమనించగలుగుతారు. మీలోపం ఏమిటో గమనించడంవల్ల మేలు కలుగుతుంది. ఉద్యోగ నౌకరీల్లో అభివృద్ధి ప్రయత్నాలు సరవేరుతవి గొప్పవారి అభిమానం కలుగుతుంది. ప్రయాణం 30 తర్వాత సాగదు. పరిష్కారాలూ, నూతనయత్నం 4,5 ల్లో లాభకరం.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో భాగ్యస్థానాధిపతులపరివర్తనం, లగ్నాధిపతికి స్వోచ్చం గృహ,వ్యాపార,ఉద్యోగాదుల్లో అభివృద్ధి,ప్రయత్నాలకు కొంత అనుకూలిస్తుంది. ఆరుష్మికవిచారం, విద్యార్థులకు చదువూ వెనకపడుతుంది ప్రయాణం 2,3 ల్లో తప్ప లాభించదు. 30,1 తేదీల్లోమాత్రం ప్రతికక్షులతో స్థిరపరాలేమీ సాగించవద్దు 4,5 ల్లో యోచించకుండా వాగ్దానం ఏమీ ఇవ్వడం మంచిది కాదు.

కన్య (ఉత్తర 2,3,4, పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీ పరిస్థితుల్లో కొంత స్థిమితం కలుగుతుంది. వ్యయాధిపత్యంవల్ల రవి అష్టమంలోఉన్నా పొరపాట్లేమీ కలగవు. అంతేకాకుండా బుధశుక్రులు అష్టమంలో చిక్కుకుపడినందుకుకూడానికి అవకాశం కలిగిస్తారు. కొంత పట్టుదల వహించడంవల్ల కార్యక్రమం సాఫీగా సాగిపోతుంది. స్త్రీల వల్ల, ఇరుగుపొరుగులవల్లా కొంత కలహాలకు వీలుండవచ్చు. ప్రయాణం 2,3 ల్లోమాత్రం వద్దు. పరిష్కారాలు అనుకున్నట్లు నెరవేరవు.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో సప్తమంలో గ్రహబలం ప్రోత్సాహకరం: ధనాధిపతికి శనిసంబంధంవల్ల ఆర్థికంగా ప్రయత్నాలు యోగించవు కాని వ్యాపారం ఉద్యోగం ఉత్సాహంగా జరుపకలుగుతారు. ప్రయాణం 4,5 తేదీల్లో తప్ప లాభకరంగా ఉంటుంది. కళత్రానికి హెచ్చుతుంది. పంచమాధిపతి కుజసంబంధంవల్ల స్వాస్థ్యబాధలూ, కుటుంబంలో బాధా కలుగుతుంది.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో మీపరిస్థితులు యథాతథంగానే యుంటవి. అష్టమంలో కుజశనులు శారీరకసౌఖ్యాన్ని తగ్గిస్తారు. ప్రయాణం, నూతనయత్నం 5 6 తేదీలకు లాభకరం. ఉద్యోగంలో బాధ్యత తగ్గుతుంది. స్పెకులేషన్, కోర్టువ్యవహారాలూ 2. 3 తేదీల్లో మంచి ఫలితం ఇవ్వగలవు. 4 శుభవార్త. 10 ఆరోగ్యం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈవారంలో మీరు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా, ఉద్యోగ వ్యాపారాల్లో పొరపాట్లూ, అయినవారితో అపనమ్మకాలు కలుగుతవి. ఇంట్లో ఆరోగ్యం తృప్తికరంగాదు చదువుకూ,ఆరుష్మికచింతకూ ఆటంకాలు గలుగుతవి. ధనసంబంధాలకు సంబంధించి క్రమంచక్కగుతారు. వారాంతంలో శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈవారంలో క్రూరబలం మీకు అనుకూలంగా ఉండడంవల్ల ప్రయత్నకార్యసాధనకలుగుతుంది. వృత్తివ్యాపారాల్లో అనుకున్నంతలాభం కలగదు. ప్రయాణం 30 తర్వాత సాగదు. ముఖ్యపరిష్కారాలు రాబడి ప్రయత్నాలూ ప్రస్తుతం ఆపండి. సమాజంలో మిత్రులు ఆనందం కలిగిస్తారు. ఉద్యోగంలో కార్యభారం కొంత ప్రధానంలో ఉన్నతుంది. నూతనయత్నం వద్దు.

కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో కొంతప్రోత్సాహం మరి కొంత నిరుత్సాహం కలిగే సూచనలున్నవి. "ఎవరిమాటత్రోసివెయ్యకూడదు" అనే సందేహం కలుగుతుంది. వ్యాపారఉద్యోగాల్లోకొంతబాధ్యతతగ్గినా గ్రహతేజబాబుదారీ కలగడంవల్ల తీరుబడికలుగదు. మనస్సుఆకాశహర్మ్యాలు నిర్మిస్తూ ఉంటుంది. దీనికి ఎక్కువ అవకాశం ఇవ్వకండి. ప్రయాణం. నూతనయత్నం, పరిష్కారాలూ 3 వరకు లాభకరం. 5 6 మనోజనస్సు.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో మీలగ్నాన్ని శని చూస్తూ ఉండడం, కుటుంబంలో గ్రహబలం వృత్తి వ్యాపారాలపైన మనస్సు నిలకడగా ఉంచదు. ఆర్థికంగా నిరుత్సాహం కలగదు కాని తృప్తియుండదు. మీరచనలు గొప్పవారిని ఆకర్షించగలవు. గొప్పవారి ఆదరాభిమానాలు పొందకలుగుతారు. పురాణగ్రంథపఠన చక్కగా జరుగుతుంది.

ఆదాళ్ళు

[కథ]

శ్రీ కొవ్విడి లక్ష్మన్న

ఇంకా బద్ధకంగానే ఉంది లేద్దామా వద్దా అనుకుంటున్నాను. కళ్లు చిలులుపడేటట్టు ఒళ్ళు మెలుపు మెలికే, పెట్లుగిరాల్లమీద సోడాబుడ్డబండీ దొర్లినట్టుగా ఉన్నాయి, అంతట్లోకి సుభేదారు ఉరిమేసరికి తుల్లిపడ్డాను; తెలివి వచ్చేసింది బాగానే. "నాలుగున్నరయింది, లేస్తావు కేం?" అని కేకేసేను. "ఉఁహుఁహుఁ... ఉమ్...ఒళ్ళు అరఘంటలో లేచిపోతానండి; ఇవాళ తొమ్మిదికిగదూ కచ్చేరీ?" అని పలవరించినట్టు తెలిసీతెలియకుండానే గొణిగి అట్నుంచి యిటు తిరిగి పడుకుండి నాభార్య. నాక్కూడా కునుకుపట్టేసింది మళ్లీ లేచి చూతునగదా, అరు! ఏనుగు తొండల్లాగ ధారలుకట్టినవాన కురుస్తోంది...

"చట్టబెట్టేస్తోందండీ పొగా. దిక్కుమాల్న కుంపటి అటుకోకుండాఉంది వాకొస్తుందని కలగన్నానా యేఁవిటి? అంబ్లకుంపటిగదా అని అవతల పారేసేను రాత్రికి; అది కొస్తా తడిసి ఊరుకుంది ... వైద్రిమాపంలో వాన్లేనిటి చెప్మా..." యీ మాటలు గా ప్రకృతినిస్తుతిస్తోంది ఇల్లాలు...

"నేను గెడ్డాం గీసుకోవడంకూడా ఐంది. కాఫీ యెంతవరకూ వచ్చిందే? పోనీ స్నానం చెయ్యనా ఏమిటి?" అంటూ లోపలికి వెళ్లేను. పొగ చుట్టేసి ఫేక్టరీగొట్టాంలా నుంది వంటిల్లు.

"మీరూ వచ్చేరూ ఇక్కడికి? ఇహ పన్లు తెమిలినట్టే... పైమెంతయిందండీ?...ఏడున్నరా? ... రేపట్నుంచీ తెలివి రాగానే లేచిపోవాలి, బద్ధకించకుండానూ..." అని ఆ ధూపప్రాయజ్యంలో ముక్కుగబీల్చి కళ్లు తుడుచుకుంది. పుణ్యకాలం కొస్తా మించిపోతోంది.

"ఆకాఫీ వ్యవహారం నేను చూసుకుంటాను. కాసిన్ని నీళ్లు కాస్తూ స్నానానికి" అని కుంపటి వాన్దగ్గిరికి లాస్కువ్వాను తడి బొగ్గు లడుగునా, పొడిని పైనానూ! నవ్వుకుంటూ అని పాడేసి రాజేసి విసురుతున్నాను... "ఇంతట్లోకే ఇంజన్లా ఎలాగ రాజుకుందో వెధవకుంపటి! ... ఈ నీళ్లపొయ్యి కూడా తిన్నగా మండకుండా ఉండండీ, కాస్త చూసి పెడుదురూ ... ఇవాళ్టికి కూడా శత్రులైపోవాలీ?" ... సరే, వెళ్లేను. ఉక్కిరిబిక్కిరిగా ఉన్నాయి కర్రలు నిప్పుందికాని పడిన బొగ్గుల్లా చుంయ్‌మని చల్లారిపోతోంది, రైదు రెండుకర్రలు పైకి లాగేసి, నాలుగు కొరకంచులు డొప్పగా పెట్టి విసరడం మొదలెట్టేను... కాస్త చలి విరిగేయి నీళ్లు. పదినిమిషాలయింతరవాత స్నానం చేసి కాఫీ యిమ్మన్నాను.

"ఇగుగో, యీ పెద్దమండికి మొహం కడిగేసాస్తున్నాను"

పలేనని తల దువ్వుకున్నాను. నాన్న, తువ్వాలియ్యవూ అంది పెద్దపిల్ల తడి మువాంతో. బుజానున్న తువ్వాలు దాని చేతి కిచ్చి, "కాఫీ తెస్తావుటే?" అన్నాను.

"మామ్మమ్మ నన్ను కోంపడ్డారుటి ... ఆఁ...ఈఁ ..." అని గద్గదికస్వరాలాపం మొదలెట్టింది చిన్నపిల్ల. "అయ్యో, పెద్దకల వచ్చింది చిన్నముండకి. మామ్మేనీకు కొంతారుత. మతాయిత్తారుగదూ? వంతులా తాడుకుంతావా? మాతెల్లి లేదే" అంటూ దాన్ని చంకనేసుకుని, గబుక్కున చిట్టెడు నీ బూది దాని మొహాన మెత్తి, మెటికలు విరుచుకుంటూ, అప్పుడే ఎగురుతూ అరుస్తున్న కాకుల్ని చూపిస్తూ, కసుస్తూ వాళ్లిద్దర్నీ జల్లిపోయి దావిడి.

ఇహ నెలాగూ ఇవాళ యేకాదశే నని బట్టు వేసుకుంటూ రేడియో పెట్టేను "వాతాత్మజా...దూలచింతకే" అని పాడుతూన్న ఆరవాంధ్ర సంగీతాన్ని ఇహ చాల్నని ఆపేసి, శాసిన్ని కాఫీల్లు స్వయంగానే నోట్లో పోసుకుని పైకి లెక్కేను.

పదిన్నరకల్లా తిరిగొచ్చేను.

"అప్పుడే వచ్చేసే రేవండీ? పోనీ లెండి మీరు మీరు తినకుండా వెళ్లేరు. నా మనసే బాగులేదు. ఏమిటో యివాళ అడ్డదిడ్డంగానే అవుతున్నాయ్.....సమయానికొచ్చేగు. ఇదుగో, కొస్త పోపు పడేస్తే సరి మజ్జిగపులుసులోను. అన్నం కూడా ఉమ్మగిలపడేటి కరవాయి. కంకాయ కాలిపోయిందా, పిసికేస్తే యిసుకు పచ్చడి... చీపురుకంకుతో అమ్మా, పట్టిల్లు తుడిచి నాన్నకి కంచం పెడదాంవూ?" అంటూ స్వాగతం యింట్లో.

పదిన్నరైనా వంట కొనందుకు మనస్సు కుందుపడింది. కొత్తకాపరం, భార్య చిన్నపిల్లాడు. ఇద్దరు పిల్లలుండగానే సరా, అనాథనం వుండొద్దూ? మనం చిసుకోక్కూడదనుకున్నాను. "మామా! ఇవాళేమీ నా కాఫీకు తేదవ్. ఆఫీసుకిరీలోకి ప్రమోషనకూడా అయింది. జబ్బల్లూ చెల్లాలి."

"అలాగటండీ?ఆఁ?ఏవూరయితేనేంలెండి, అసలి వేళ లేవగానే పెద్దపిల్ల మొహం చూసేను. దాన్దీ అదృష్టం. మరి దాని గ్లాసు కుట్టించాలి" అంటూ కలవలేకుల్లాంటి కళ్లు నెమలిస్తూఉంటే తామరతూండులాంటి చేతులు తిమిషాగా ఆడిస్తూ గాజుల వింత గలగలల్తో వచ్చి ఎదురుగా నిల్చుంది మా ఆవిడ —వంటా వార్పూ మానేసి! కబుర్లు చెప్పేస్తోంది. తనే మురిసిపోబోంది — అన్నం చిందిపోయి కూర పొగచూరిపోయింది !!

నాలుగు రోజుల జాయినింగుపైనూ కిడ్నాప్కులు విరుల్తో గాలుసు నిమిషాల్లాగ గడిచిపోయింది. ఇల్లో ఏక హడావిడే మూది యేకించి పరుపులు మళ్లీ కుట్టించింది మా ఆవిడ. నాలుగు పరుపులకి సరిపడా ఒక్కటే దోవతెర కుట్టించుకు రమ్మంది. రెండు గోనె సంచులూ, మూడు దేవదారు పెట్టెలూ కూడా కావలసొచ్చింది పేకింగుకి. బంట్రోతుగాళ్లు ఊరికి తిరక్కుండా పని చేస్తున్నారు. "ఒకిసే చేస్తున్నారా ఏంటి వెధవలు? యివాంలూ బరాయలూ పుచ్చుకోరూ?" అని నేనేమీ అనకుండానే నావేపు చూసి నానోటికి తాళంవేసింది... రాత్రి పదయింది. యిహ ఆ మర్నాడు ప్రయాణం! నేనూ యేఁవిటో ఆయూల పెట్టె యీయూలా, యీ చివర పెట్టే ఆ చివరా, అక్కడున్న గోనసంచీ యిక్కడా, మూడ గాదని సంచీ, పంచీ గాదని హోల్డాలూ అలా చక్కబెడుతోనే వుంది ఆవిడ.

రాత్రి యెప్పుడు పడుకుందో తెలీదు కొళాయినీళ్ల బొళబొళా, బిందెలు తోవిడ గిసగిసా, చెంబులు తొలిచిన టింగుటంగులతో నాకు తెలివొచ్చింది... "అయిదున్నరయిందండి, మొహం కడిగేసుకోండి! కాఫీ పుచ్చుకుని కాస్త తలారుద్దేసుకుంటే హాయిగా వుంటుందీ. కొత్త ఉద్యోగంలో చేరినతరవాత మళ్లీ ఎప్పుడు తీరుతుందోనూ" అంటూ, తలంటిపోసుకుని కళకళలాడుతూన్న పద్మపి మొగమ్మీద చక్కని చాదుబొట్టుతో, ఏకధోరణిగా మేలుకొలుపుట పాడుతోంది యిల్లాలు. ఆ కళ్లుమూసి 'తీరకగా లేదు అనిపికి. ఇంటిల్లిపాదికీ నీళ్లు పొయ్యాలంతోనూ, పిల్లల్ని పడుదాయించడంతోనూ, నౌఖర్లతో గొంతుచించుకోవడంతోనూ, పిల్లలకి రైలుకబుర్లు చెప్పడంతోనూ సరిపోయింది. సాయంత్రం ఆరింటికి రైలుఅయినా, మూడున్నరకే పిల్లలకి అన్నాలు పెట్టేసి, నాకు రెండోమారు కాఫీయిచ్చి, మూడోసమని కాల్చిన మినపగొప్పె టిఫిను కేరియరులో సద్దికి సిద్ధమైపోయింది.....

జట్కాలు తేరా, వేళయిందీ; రెండు తేలు పెద్దసామాన్లకి ఒంటెద్దుబండీ కూడానూ" అని నౌఖరీవాడ్ని ఆదరూ యిస్తూ పూచీ అంతా తన నెత్తిని వేసుకుంది...

రైలెక్కాం రిజర్వు చేసిఉంచిన సెకండుక్లాసు బెర్తుమీద కూలబడి "అమ్మయ్య" అంది వసురస్తూ. నవ్వుతూ నూ. పెద్దపరీక్ష ప్యాసయిన వాడిలాగ తిమిలపాకులరాగర కి కెంపు పెదవులమీద తెరుక్కున మెరిసే యిత్యాల్లాంటి ఆమె ప్వారపకి వింతరుచు లని ఆరోపించింది."ఇందరా, అప్పలనాయినా" అని వాడిచేతులో ఓరూపాయి పెట్టి, "ఇది పట్టికెళ్లి నీ పిల్లాని గ్లాసులు వేయించు" అని మరో అర్థరూపా యిచ్చింది. "ఇదులూ, నువ్వు మిఠాయి కొనుక్కోరా" అని వాడి కోరూపా యిచ్చింది "వాడికి పెళ్లాం లేక పోయినా పెళ్లెఁందే" అన్నాను. అంతమంది నవ్వేరు. తేకపోతేమట్టుకు యిన్నూడదా యేని లంటూ మరోరూపాయి వాడి చేతులో పెట్టి తిన మూటదగ్గర నలపెట్టుకుంది మా ఆవిడ. "ఒరేయ్ దోసులూ, నువ్వలా పకిలీ నవ్వు నవ్వుతూ కూచోడంగాదు. పక్క పెట్టెలోనే ఎక్కు పెద్దవా, ఏదివరకో పోక, ఇదుగో యీడబ్బులు నీడగ్గరుంచుకుని చుట్టలూ అవీ కొనుక్కో" అని వాత్సల్యంతోనే వాడ్ని మందలిస్తూ రెండురూపాయల చిల్లర వాడి కిచ్చింది. రైలు కదలింది.

* * *

మర్నాడు ఉదయం ఏడున్నరకల్లా గమ్యస్థానం చేరుకున్నాం. స్టేషనికి వచ్చిన సూపర్వైజర్లు చేసిన యేర్పాట్లన్నీ చిరునవ్వుతోనే మెచ్చుకుంది యింటూ డి. ఇటిక్వార్టర్లోపలే సూలమధ్యస్థంగా ఉండే సులాబీపువ్వులు శిరమధ్యస్థంగా అలంకరించి గృహిణి ప్రత్యేకతని ప్రపంచానికి తెలుపుచేస్తున్నాయి.. కొత్తయిల్లు నౌఖరు కూలీలూ చూసింది గృహోన్నతి లయ్యేగు సూపర్వైజరు. రైలు దిగనప్పట్నుంచీ వాళ్లతోనే సరిపోయింది నాకు...కాలుస్తూన్న సిగరెట్టు అవతల పారేసి, "కాస్త కాఫీ పెట్టకూడదూ?" అంటూ లోపలి కెళ్లేను. ఏదీ అవిడెగారూ?

* * *

"ఏ పండోయ్ అ పగపుచుట్ట విప్పి, పైదాపా, జంబుకానా ఇలా పడ్డారూ. పెద్దింటిలో ఉంది, అదెంబుకూడానూ."

శ్రీరామ పాహి! ఆవిడ కాళ్ళవలసిన వస్తువు న్నీయిచ్చి మూటలు విప్పుతున్నాను కార్యక్రమానికి...

"కాఫీకెన్నె లెందులో పెట్టేవుకి?"

"ఆ జేకేకీపెట్టిలో చూడండీ"

"నా కక్కనిపించడం లేదు"

"అయ్యో. ఇప్పుడు జ్ఞాపకం వచ్చిందండీ, మీరు రైలుకెళ్లేముందు తానుతాడు కదా అని కొంచి, ఆగిన్నాలు గూటిముందరే బోర్లించేను మరి అవి ఎందులో పడ్డాయో?.. జ్ఞాపకం రావడంలేదు"...ఫ్లో ఆర్పేసేను.

నేనే వెతుక్కుని డబ్బాలోంచి బిస్కెట్లు తీసి, రాళ్లేసి, కడిగి గాలించేను. "వంటగిన్నె లేదె?"

"పైడిముండ రాలేదండీ మొన్న పొద్దున్న. మర్నాడవి కడిగి పంపించమని జానకమ్మగారితో చెప్పేను."

"పోనీలేగాని బంగాళీదుంప లెందులో పెట్టేవూ?"

"మీరు మరీనండీ! ఇలాగ నిలవదీసి అడిగితే ఎలాగ చెప్పడ్డీ? శాంతంగా మాసుకోవాలిగానీ ?"

"సరే యేదీ వద్దుకానీ, చీపురైనా యెందులో పెట్టేవో చెబుకూ. ఇల్లు మరీ అసహ్యంగా వుంది, తుడుచుకుందాం"

"ఇంతపట్నంలో చీపుర్లే దొరక్కపోతాయా అని నేను వెయ్యలేదు సుమండీ! అయినా చీపురుకట్టేవంతి సుభదనా, నా మొహానా?"

ఇంక మరి నవ్వాగిందికాదు. "కాఫీగిన్నెలూ లేక కంటసామాన్లూ లేక, ఆఖరుకి చీపురుకట్టా లేక యింకేఁవిటి నవ్వియాన్లాళ్ల నుంచీ పడుతూన్న కంగారూ, చేస్తూన్న పరకాఁవూనా? రబ్బుకోలు, తిరగలి, రోకలీ పేకింగులా?".....

బంట్రోతొకడువచ్చి పెద్దసరూస్తాగారు పంపించే రంటూ కాఫీ ఫ్లాస్కు ఒక్కటీ పెట్టేసేను. పక్కగదిలో (పెద్దపిల్లకొరకు తగిలిందిలు) టంగుటంగుమని నాలుగువస్తువులు కొట్లాడుకోవడవస్థ పెయింది.

"బద్దలైపోయేయా? ఈ అవుటిచేతుల ముండ ఎప్పుడూ యింతే మూడుగోజులు ఒళ్లు విరుచుకు పర్దేం, ముచ్చటగా వున్నాయిగదా ఆ పువనో బొమ్మనీ"...అని కుమారీస్తవం ప్రారంభించింది గృహిణి.

"ఏవి లేవే"

"గళాసులండీ కుచుమలే.బద్దలైపోవులెండి

"అన్నెంగుమూ?"

"ఎన్నీ ఏవీ? మీరు తాగడానికి మరలెందూ, నాకు కలకత్తాగళాసూనూ. పెద్దపిల్ల కని పరదాపడి కొన్నారా అత్తయ్య పంపిపాత్తరా? ఎడపిల్లదా అప్పారానూ, అంతే" ఇహ తెలిపోయింది. యిన్నాళ్లూ, కప్పపడి రాపామణాలూ, కుండబొమ్మలూ, కంచుగళాసులూ పర్దింది అవిన! పెద్దపిల్లకిపంపిపాత్తరా ఎడపిల్లకి అప్పారా అన్ని పంచిణీయేగాని, ఊపదాంతో యిద్దరూ తాగొచ్చు నన్న జ్ఞానం కొస్తయినా స్ఫురించలే దాని డగారికి!! అన్నీ యిలాగే...

అవేళా, మర్నాడూ హోటలువాడే సాయపడ్డాడు పాపం! మూడో నాటికల్లా నా పైరుమీద మా రామం హాజరూ ఒక్కగోనేసంచీ సామానుతో.

మద్రాసు పూనమల్లి హైరోడ్డులోని జ్యోతి పెయింట్సూ, వార్నిషులకంపెనీవారి క్యాలెండరు (1944 ఏప్రిలునుంచి 1945 మేవరకు) మా కార్యాలయమునకు చేరినది. క్యాలెండరు (1944 ఏప్రిలునుంచి 1945 మేవరకు) మా కార్యాలయమునకు చేరినది. పేటికి రెండువారాలచొప్పున ఈ క్యాలెండరు రెండుభాగాలుగా ఉన్నది. ఇది క్యాలెండరుగానే కాకుండా రోజువారీ విశేషాలను గుర్తించుకోవడానికి పనికివచ్చే 'రిమెంబ్రెన్సరు' గాకూడా ఉపయోగపడగలిగియున్నది.

పాన్ ద్యాన్

ఇన్ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

(1938 సం॥ ఇండియాలో ఇన్‌కార్పొరేటు చేయబడినది)

ప్రధాన కార్యాలయము—మధురై

బొంబాయి బ్రాంచి: అహమదాబాదు బ్రాంచి:

వివిధరకముల అగ్ని భీమా.

వాసేలి, చెల్లించిన మూలధనము	... రు. 15,00,000
ఫ్యాక్టరీ పన్డ్సు, రిజర్వు	... రు. 23,94,606
	రు. 38,94,606

చీఫ్ ఏజంట్లు:

ఎస్. ఎ. & యస్. హార్వి,

నగరి, తెలుగు, కొకినాడ & విజయనగరము.

కలలో దేశాలైనను వ్రాయబడుచున్నవి.

యుద్ధ రంగంలో

ప్రపంచపు వీరాగ్రగణ్యులకు చక్కగా క్షౌరము చేయుటకు బంగీలలోను, టేబులలోను, సంచులలోను, "హుస్సీపు"లలోను, గిలెట్ బ్లేడ్లు సిద్ధంగా వున్నవి. వాటి యజమానులకు వలెన గిలెట్ బ్లేడులు, బలంగాను, చలాకీగాను వుండి చాలా కాలం, గౌరవ మర్యాదలతో సేవచేయును.

Gillette

గిలెట్ ఉక్కును ఆదాచేస్తు

G. 4

రెక్రూటుమెంటు

బెజవాడ, ఎస్ట్రాన్ అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు. దిగువన రెక్రూటుమెంటుకు అభ్యర్థులను సంబర్శించి సెలెక్టుచేసికొనుటకుగాను దిగువ తెలిపిన తేదీలలో తెనాలికి విచ్చేయుదురు.

1. రాయల్ యిండియన్ నేవీ.
2. ఇండియన్ ఆర్మీ.
3. ఇండియన్ ఎయిర్‌ఫోర్సు.

ప్రవేశించినలోపలనే మంచి తీరదులోపాటు, భోజనము, దుస్తులు, నివాసవసతి ఉచితముగా యిచ్చబడును.

అభ్యర్థులు తమ విద్యా తదితర యోగ్యతాపత్రములతో హాజరుకావలెను.

పట్టణము.	సంప్రదించు స్థలము.	తేదీలు.
తెనాలి	గ్రాండ్ హోటల్ బంగాళా	మే 3, 4, 5, 6, 7, 8.

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇంగువలన ఎల్లరకును తెలియుపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదిఔషధములు అన్నిచోట్ల నందును మా ఏజంట్లగల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కార్యశేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అవి జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేజీపైనను, బుడ్డిపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు ముద్రను, యుండుటను మాత్రమే ఎంతిమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేదిఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్సు.

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 148.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street G. T. M